విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, సోమవారం 7, జూలై 2025

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందని మండిపడ్డారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలని, కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, , సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డిఏలు, సరెండర్ లీవ్స్ ఎన్క్యాష్మెంట్లు వెంటనే ఇవ్వాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, ఆటో, హమాలీ, వీధివ్యాపారస్థులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు, సమ్మె కు ముందు జులై 7న బైక్ ర్యాలీ, జులై 8 న ఆటో ర్యాలీ జరుగుతుందని.. కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి అక్బర్, విశ్వనాథ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులారా కదలిరండి

విశాలాంధ్ర-శింగనమల : దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఏవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి పిలుపు నిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని నూతన లేబర్ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. రైతులు, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాముడు రైతు కూలీ సంఘం మండల నాయకులు రాజశేఖర్ శెట్టి సిపిఐ మండల సహాయ కార్యదర్శి వన్నూరు స్వామి, సిపిఐ మహిళా సమైక్య నాయకురాలు అంజనమ్మ నాయకులు డ్యామ్ శీన,ఓబన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా 9న సమ్మె చేయనున్నట్లు హమాలి యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక బిటి పక్కీరప్పభవనంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టి.సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్ హాజరయ్యారు. అలాగే ఐఎఫ్టియు, ఎఐటి యూ సీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఐఎన్టీసీ రామాంజినేయులు,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యూనియన్ డివిజనల్ నాయకులు మహబూబ్ బాషా సెక్రెటరీ అక్బర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండయ్య, ఆర్ఎంఎస్ పోస్టల్ యూనియన్ నాయకులు పురుషోత్తం, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు దాసోహమై వారు చెప్పిన విధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. అందుకే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తోందినీ దుయ్యబట్టారు.

మెగా పేరెంట్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0ని రికార్డు సృష్టించేలా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పి టి ఎం 2.0) కార్యక్రమంపై అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ, ఎంఈఓలు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 ని ఆదర్శవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంతో పాటు తల్లికి వందనం పథకం కింద డబ్బు జమ కావడం జరిగిందని, త్వరలో ఎవరెవరికి ఇంకా డబ్బులు అందించాల్సి ఉందొ ఆ ప్రక్రియలో ఉన్నామన్నారు. మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ గురించి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరారు.

దొంగ వాహనాల విక్రయంలో వైసీపీ నాయకుల హస్తం..

విశాలాంధ్ర-తాడిపత్రి: దొంగ వాహనాల విక్రయ కేసులో వైసిపి నాయకుల హస్తం ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ శక్షావలి, మైనార్టీ నాయకులు అయుబ్ (ఫిల్టర్ బీడీ), టాటా హాజీ, కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఖాదర్, ఫారుక్, నజీర్, గాంధీనగర్ హాజీ ఆరోపించారు. ఆదివారం స్థానిక జేసీ నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం సాక్షి చానెల్ లైవ్లో దొంగ వాహనాలైన 2, 4 వీలర్ దొంగ వాహనాలు అన్నీ జెసి ప్రభాకర్ రెడ్డి అనుచరులే అని పెద్దారెడ్డి మాట్లాడారు... కానీ అసలు విషయం ఈ దొంగ వాహనాల విక్రయాలు 2020 సంవత్సరం వైసీపీ ప్రభుత్వంలోనే పెద్దారెడ్డి ముఖ్య అనుచరులు, ఆయన పెద్ద కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి ప్రమేయంతో తాడిపత్రిలో దాదాపు 300 వాహనాలు వ్యాపార లావాదేవీలు చేశారన్నారు. పోలీసుల అండదండలతో పెద్దారెడ్డి పెద్దకుమారుడు హర్షవర్ధన్ రెడ్డికి ప్రతి వాహనం అమ్మకంలో మధ్యవర్తులుగా జావీద్ ఖాద్రీ ఏ క్రికెట్ బుకీ జావీద్, తైక్వాండో బాబాలు ఉంటూ హర్షవర్ధన్ రెడ్డికి 40 శాతం చెల్లించారని ఆరోపించారు. ట్రాన్స్పోర్టు అధికారికి మరొక లేఖ రాసిన.. హర్షవర్ధన్ రెడ్డి ఒత్తిళ్ళ కారణంగా అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. ఇందులో ప్రధాన నిందితులైన జావీద్ ఖాద్రీ, తైక్వాండో బాబాలను ఏఎస్పి విచారించకపోతే త్వరలో టీడీపీ నుంచి ఏఎస్పి కార్యాలయం ఎదుట నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

రెగ్యులర్ మండల సర్వేయర్ను నియమించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దపప్పూరు మండల రెగ్యులర్ సర్వేయర్ను నియమించాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. రెగ్యులర్ సర్వేయర్ లేక గ్రామాలలో పొలాల వద్ద, పొలం గట్ల వద్ద, కల్లాల వద్ద సమస్యలు వచ్చినప్పుడు సచివాలయ సర్వేయర్ ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలకు మండల సర్వేయర్ రావాలంటే ఇంచార్జ్ సర్వేయర్ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఇంచార్జ్ సర్వేయర్ తన రెగ్యులర్ మండలంలో రైతుల కొలతల సమస్యలు, ప్రభుత్వం నిర్వహించే రీ సర్వే తదితర సమస్యలు చూసుకొని పెద్దపప్పూరు మండలానికి రావాలంటే కాలయాపన జరుగుతున్న దని, సమస్యలు తీవ్రమై ప్రజలు కొట్లాటలకు దిగుతున్నారని అంటున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

పీర్లకు వెండి గుర్రం, శంకు-చక్రాల అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ: మొహర్రం పండుగను పురస్కరించుకుని ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి రుషేంద్ర, ప్రశాంతి దంపతులు వెండితో తయారు చేయించిన 2కేజీల గుర్రం, శంకు-చక్రాలను పెద్ద వన్నూరు స్వామి, చిన్న వన్నూరు స్వామి పీర్లకు బహూకరించారు. ఆదివారం ఆమిద్యాలలో వారి ఇంటి వద్ద నుండి మేళతాళాల మధ్య ఊరేగింపుగా గుర్రం, శంకు-చక్రాలను పీర్ల చావడి వరకు తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం వాటిని పీర్లకు అలంకరించారు. మొక్కును చెల్లించుకోవడంలో భాగంగా వీటిని ప్రత్యేకంగా తయారు చేయించినట్లు వారు తెలిపారు.

నేడు ఉరవకొండకు రానున్న మంత్రి పయ్యావుల

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొననన్నారు. తాగునీటికి సంబంధించి పిఏబిఆర్లో పంప్ హౌస్ సందర్శన చేస్తారు. అనంతరం ఉరవకొండ ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యాలయంలో ఉదయం 09:30 గంటల నుంచి 10 గంటల మధ్య తాగునీటి పథకం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు ఎదురుగా ఉన్న ప్రాంతంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు కోసం స్థల పరిశీలన చేస్తారు. అలాగే రాయంపల్లి, పాల్తూరు రోడ్లకు కనేకల్ క్రాస్ నుంచి ఉరవకొండ లోకి వెళ్లేందుకు రోడ్డుకు భూమి పూజ చేయనున్నారు.

వైభవంగా తొలి ఏకాదశి..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు దత్తు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దాదాపు నూరు సంవత్సరాల పురాతనమైన ఆలయం అని, గతంలో శిథిలావస్థకు చేరుకున్న ఈ ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో చాలా అభివృద్ధి చేశారని ఆలయ కమిటీ వారిని భక్తులు అభినందించారు, కమిటీ వారు మాట్లాడుతూ దాతల సహకారం అందిస్తే ఇంకా అభివృద్ధి మంచి కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, టిడిపి నాయకులు నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠ రెడ్డి తనికంటి నాగభూషణం, కృష్ణమూర్తి, ప్రసాద్,శరత్, పవన్ తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల: పుట్లూరు మండలంలోని ఓబుళాపురం సిపిఐ పార్టీ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి టి.నాగరాజు, అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు ఉపాధి కార్మికులకు తక్షణమే అందించాలని, లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఓబులాపురం గ్రామ శాఖను ఎన్నుకున్నారు గ్రామ శాఖ కార్యదర్శిగా టి నాగరాజు కమిటీ సభ్యులు 8 మందితో శాఖను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి, ఎ.రమేష్, మహిళా సమైక్య కార్యదర్శి ఏ.శాంతకుమారి, గురుమూర్తి, ఏ, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, నడిపి పెద్దిరాజు, అశ్వర్థమ్మ, ఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్రాం అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల కోసం ఎన్నో రకాల భద్రత సౌకర్యాలు కల్పించిన మహా గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వీరేష్ బాబు కొనియాడారు. ముందుగా గుంతకల్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నల్ల పద్వరంలో పట్టణం లో ట్రావెల్స్ బంగ్లా దగ్గర ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి, ఆయనకు నివాళులర్పించారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి పోగు వీరేష్ బాబు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు స్వాతంత్ర్య భారతదేశ మొదటి కార్మికశాఖ మంత్రిగా కార్మికుల కోసం, ఎన్నో రకాల భద్రతా సౌకర్యాలు కల్పించి, ఉద్యోగులను కల్పించిన గొప్ప మహా వ్యక్తి అని కొనియాడారు. తపాలాశాఖ మంత్రిగా, విమానాశ్రయం మంత్రిగా, అప్పటివరకు నలభై వేలుగా ఉన్న పోస్ట్ ఆఫీస్లను 2,20,000 పైగా పెంచి, ప్రతి ఆఫీస్లో పోస్ట్ మాస్టర్ తపాలా ఉద్యోగి నియమించి. తపాలా ఉద్యోగికి సైకిల్, యూనిఫామ్, గొడుగు సౌకర్యం కలిపించిన మహనీయుడు అన్నారు. రైల్వే శాఖ మంత్రిగా గిరిజనలు అనబడే వారు గిరికే పరిమితం కాకుండా అడవుల్లో దొరికే ఉత్పత్తులను రైలు ప్రయాణికులకు అమ్ముకునే విధంగా వారికి ఉచిత పాసులు ఇచ్చి సభ్య సమాజంలో కలిసిపోయే విధంగా సహకరించారని ఆయన అడుగు జాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటకల్ వైసీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, రైతు విభాగ నియోజకవర్గంలో అధ్యక్షులు తిమ్మాపురం బాబురావు, వాలంటరీ విభాగం పట్టణ అధ్యక్షులు పవన్ కుమార్ 37వ వార్డు ఇంచార్జ్ పరశురామప్ప, వైసీపీ నాయకులు పెయింటర్ హరిబాబు, వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు రాజశేఖర్, ఎలక్షన్ బూత్ కమిటీ అధ్యక్షులు జన్నే మస్తానయ్య, ఐటీ విభాగం నియోజకవర్గం నాయకులు సూర్య ప్రకాష్, చిన్న రాయుడు, అన్వర్, స్టాలిన్ బాబు, పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం కళ్యాణదుర్గంలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, మాజీ జడ్పీటీసీ కొల్లపురి, మల్లిపల్లి నారాయణ, హాస్టల్ వార్డెన్ నాగరాజు ప్రసంగిస్తూ షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని కొనియాడారు. బీహార్లో 'అంటరానివారు''గా పరిగణించబడే కులంలో జన్మించి సైన్స్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత, ఆయన సామాజిక కార్యకలాపాలు ఆయనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకువచ్చాయి. జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం మొదటి మంత్రివర్గంలో సభ్యుడు. ఆయన భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా పనిచేశారని, మరియు అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా... 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉప ప్రధానమంత్రిగా విశేష సేవలందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, దొడగట్ట నాగరాజు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు దూరం అవుతాయి..

- సమన్వయంతో సమస్యలు దూరం
- ఎమ్మెల్యే సురేంద్రబాబు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే అధికారులు లబ్ధిదారులు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు ఆదివారం కుందుర్పి మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలన.. తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు కలియతిరిగారు. కుందుర్పి మండలం మాలయనూరు పంచాయతీలోని మాలయనూరు, వడ్డీపాళ్యం, శ్రీమజ్జనపల్లి, నాగేపల్లి, శీగలపల్లి గ్రామాల్లో ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో కూడా ఒకే రోజు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉంటుందని అదే రోజు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సీఎఫ్ ఎమ్ ఎస్ ద్వారా స్వంత నిధులు రూ.35 లక్షలు వెచ్చించి పాఠశాలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ధనుంజయ, మండల అధికారులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని 228 పోలింగ్ బూత్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కర్నూలు ఇంచార్జ్ జంగం రెడ్డి అంకాలు రెడ్డి నివాసంలో ఆదివారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగం రెడ్డి అంకాల రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో రెండు చట్టాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండేవారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే దో విధాన్, దో నిషాన్, దో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా అనే నినాదంతో ఎన్నో ఉద్యమాలు చేసి సుందరమైన కాశ్మీరం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. కావున ప్రతి కార్యకర్త శ్యాం ప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పూర్వపు జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, గ్రంథాలయ కన్వీనర్ పి. గంగాధర్ యాదవ్, పట్టణ రూరల్ అధ్యక్షులు కృష్ణమోహన్ రాజు, శేషానంద రెడ్డి, పూర్వపు అధ్యక్షులు రాంబాబు, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శివ సంజీవ కార్యకర్తలు పాల్గొన్నారు.

1979-80 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-యాడికి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం 1979-80 సంవత్సర కాలానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ఆనందంగా నిర్వహించారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూలదండలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు గణిత మాస్టర్ సుబ్బారెడ్డి సైన్స్ మాస్టర్ కోన విజయభాస్కర్ రెడ్డి తెలుగు మాస్టర్ నందవరం కేశవరెడ్డి మాట్లాడుతూ ఇంతటి సుదీర్ఘకాలం అనంతరం తిరిగి ఇదే పాఠశాలలో కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు. బ్యాచ్ లో అర్ధాంతరంగా తనువు చాలించి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన నలుగురి జ్ఞాపకార్థంగా అందరూ రెండు నిమిషాలు లేచి నిల్చొని మౌనం పాటించారు. ఒకరినొకరు పరిచయాలు చేసుకొని తమ జీవిత విశేషాలను చెప్పుకుంటూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు సినీ పాటలు జానపద గీతాల్లో మంచి పట్టు ఉన్న యాడికి తిప్పారెడ్డిపల్లికి చెందిన సారెడ్డి రామ శేఖర్ రెడ్డి కొట్టాలపల్లి మల్లారెడ్డి యాడికి సాధు శేఖర్ తమ పాటల ద్వారా అహుతులను ఆనందపరిచారు 100 సంవత్సరాల పాఠశాల పాత భవనానికి మరమ్మతులు చేయాలని ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సీతా రామయ్య చవ్వా గోపాల్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సుమన్ టీవీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ కంచం ప్రభాకర్ రెడ్డి, సారెడ్డి రామశేఖర్ రెడ్డి, జనార్ధన స్వామి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

మన్రో సేవలు ఎనలేనివి..

విశాలాంధ్ర-గుత్తి : గుత్తి కోట సంరక్షణ సమితి బృందం సభ్యుల ఆధ్వర్యంలో గుత్తి కోట దిగువ భాగంలో యూరోపియన్ సమాధుల్లో ఆదివారం ఉదయం 7. 30 గంటలకు మన్రో సమాధి వద్ద 198వ వర్ధంతి కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా గుత్తి మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాష, గుత్తి కోట గైడ్, చరిత్ర అధ్యాపకులు, రమేష్, కళాకారుడు విజయకుమార్ హాజరైయ్యారు. ఈ ప్రాంత ప్రజలు తమ పిల్లలకు మన్రోలప్ప, మన్రోలమ్మ అనే నామకరణం చేసి తమ గుండెల్లో చిరస్థాయిగా దత్త మండలాల ప్రిన్సిపాల్ కలెక్టర్ సర్ థామస్ మన్రోను నిలుపుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఆయన ప్రవేశ పెట్టిన రెవెన్యూ రైత్వారి పద్ధతి, జీవిత ఘట్టంలోనే చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. అనంతరం మునిసిపల్ సిబ్బంది, సంరక్షణ సమితి, సంరక్షణ యువజన సమితి సభ్యులు మన్రో సమాధికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు, సంరక్షణ సమితి గౌరవ సభ్యులు దస్తగిరి, కొలిమి నిజాం, యువజన సమితి కన్వీనర్ హెచ్. ఎం. జీలాన్, మునిసిపల్ సానిటరీ సెక్రటరీలు రాజేంద్ర, సురేష్, పాల్గొన్నారు.

వెండి గుర్రం మొక్కు చెల్లింపు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం నుండి పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ రోజు ఆదివారం గ్రామంలోని అనేక చోట్ల పీర్ల స్వామివార్లకు భక్తులు మొక్కుబడులు చెల్లిస్తూ వెండి తొడుగులు, పానకాలు, చక్కెర తుకాలు నిర్వహించారు, గోణాల స్వామి వారికి టీడీపీ కార్యకర్త మరియప్ప కుటుంబ సభ్యులు వెండితో తయారు చేయించిన వెండి గుర్రం పీర్లకు మొక్కుబడిగా అందించారు,

ఘనంగా ఏకలవ్యుడి జయంతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ఆదివారం ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏకలవ్యుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు ర్యాలీగా నిర్వహించి అంబేద్కర్కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలే గుండ్ల శేఖర్ మాట్లాడుతూ ద్రోణాచార్యుని గురుకులంలో విలు విద్యను అభ్యసించాలని కోరికతో ద్రోణాచార్యుని వద్దకు వెళ్లడంతో ఆయన తిరస్కరించినా ప్రతిమను ప్రతిష్టించికొని విలువిద్యను నేర్చుకున్న మహోన్నతమైన వ్యక్తి ఏకలవ్యుడు అని తెలిపారు. గురు భక్తిని చాటుకోవడం కోసం బ్రొటన వేలు ను త్యాగం చేసిన మహావీరుడు ఏకలవ్యుడు ఉన్నారు. కార్యక్రమంలో కుల పెద్ద దేవాంజనేయులు, ఎరుకుల సేవా సంఘం నియోజకవర్గ నాయకులు ఆంజనేయులు, ముష్టూరు రాజు, వీరేంద్ర, సాకే వసంత్, పురుషోత్తం, మహేంద్ర, వీరితోపాటు పెద్ద సంఖ్యలో ఎరుకుల సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితో సర్వతోభివృద్ధి

విశాలాంధ్ర-నార్పల: పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ మన్నీల సుప్రియ సమక్షంలో గ్రామీణ అభివృద్ధి దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి కూడా మెరుగ పడుతుందని సచివాలయ కార్యదర్శి పరశురాం తెలిపారు. మహిళలు ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రుణాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో ఎదగాలని ఏపీఎం కోరారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివాలయ సెక్రెటరీ శ్రీనివాసులు, సీసీ రత్నమ్మ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గౌసియా, గ్రామ సచివాలయాల సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రుక్మిణి, పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-పామిడి : పామిడి రంగసుభే బావసార క్షత్రియ దేవాలయంలో రుక్మిణి పాండురంగ స్వామిల బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభించారు. భక్తుడు జ్ఞానేశ్వర మహారాజ్ విరచిత మరాఠీ భగవద్గీత పుస్తకాన్ని కాసాయి వస్త్రంలో ఉంచి ఊరేగింపు జరిపారు. మురళీధరరావు, జగదీష్ ఇంటి నుండి డబ్బిదార్ ఫిర్కాను భజన బృందంతోపాటు మంగళ వాయిద్యాలతో ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్టించారు.

తొలి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు.. పామిడి పురాతన తగ్గు దేవాలయంలో ఆషాడమాసంలోని తొలి ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అనంత గజ గరుడ లక్ష్మీనారాయణస్వామికి ఆదివారం రాత్రి కాలము అభిషేకం ప్రత్యేక పుష్పాలంకరణ చేసి భక్తులచే విష్ణు సహస్ర పారాయణం చదివించారు. స్వామి వారిని గరుడ వాహనంపై గ్రామోత్సవం చేశారు. సన్నాయి వాయిద్యాలు, దిండి భజనలు (మరాఠి సాంప్రదాయ భజనలు)చేస్తూ ఉత్సవాలు చేశారు. రంగసుభే భావసరక్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో భగవాన్ దాస్ ఆలయం నుండీ ఊరేగింపు ప్రారంభం అయ్యింది. ధ్వజ ఆరోహన, అంకురార్పణ రత్విక్కులు నిర్వహించారు.

కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి

విశాలాంధ్ర రాప్తాడు : పెంపుడు కుక్కలను పెంచే యజమానులు కచ్చితంగా రేబిస్ టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ రాప్తాడు ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఆర్.ప్రకాష్ సూచించారు.. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాప్తాడు పశువుల ఆసుపత్రిలో 35 కుక్కలకు రేబిస్ టీకాలు వేశారు. ఈ టీకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని.. సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 7, జూలై 2025

సీపీఐ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

విశాలాంధ్ర-గాండ్లపెంట : మండల పరిధిలోని రెక్కమానులో జరిగిన సిపిఐ మండల మహాసభలో మండల కార్యవర్గ సభ్యుల కమిటీ జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కార్యదర్శిగా శ్రీరాములు నాయుడు, సహాయ కార్యదర్శులుగా రెడ్డప్ప, వెంకటేష్ నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ పార్టీ విధివిధానాలను అనుసరించి పార్టీ బలోపేతానికి,ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికైన వారిని జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్,సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి హస్సన్, టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ, రమణ గంగులప్ప, ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి నాయకులు అదేప్ప, మనోహర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ నీటిని పిల్ల కాలువల ద్వారా ప్రతిపల్లెకు అందించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సిపిఐ గాండ్లపెంట, ఎన్‌పి కుంట మండల మహాసభను మండల కార్యదర్శి శ్రీరాములు నాయుడు అధ్యక్షతన ఆదివారం రెక్కమానులో నిర్వహించారు. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ఎన్ పి కుంట మండలంలో యురేనియం ప్రాజెక్టు వస్తే సిపిఐ పార్టీ ఉద్యమాలు చేసి ఆ ప్రాజెక్ట్ ను అడ్డుకుని ఎన్నో వేల మంది ప్రజల ప్రాణాలను కాపాడుకోగలిగామని తెలిపారు. 2011లో 1590 ఎకరాలు ప్రభుత్వ భూమిని పేదలకు పట్టాలు ఇప్పించగలిగామని,ఇంతటి ఘన చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు. అదేవిధంగా సోలార్ నిర్మాణం చేపట్టినప్పుడు భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు,గ్రామాల్లో కనీస వసతులు కల్పించడానికి ఎన్నో పోరాటాలు చేసి సాధించామని తెలిపారు. సోలార్‌లో ఎన్నో పోరాటాలు, సమ్మెలు, నిరాహార దీక్షలు చేసి సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కారించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా కరువు విలయతాండవం చేస్తోందని,కదిరి ప్రాంతంలో వలసలు ఆపాలంటే కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి పల్లెకు పిల్ల కాలువల ద్వారా నీటిని అందించి సాగు నీటి కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కదిరి ప్రాంతంలో ప్రతి మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చాలని, లేదంటే ప్రత్యక్ష ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.గ్రామాల్లో పేదల ఇంటి నిర్మాణాలకు 3 సెంట్లు భూమిని నివాసయోగ్యమైన ప్రాంతంలో కేటాయించి,ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి భూమి లేని నిరుపేదలకు ఐదు ఎకరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్,వ్యకాసం జిల్లా కార్యదర్శి కదిరిప్ప,ఉప కార్యదర్శి రమణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్, సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి హస్సన్, టౌన్ కార్యదర్శి లియాకత్ అలీ, సహాయ కార్యదర్శి రమణ, మండల కార్యదర్శులు శ్రీరాములు నాయుడు, గంగులప్ప, ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు సూర్యనారా యణ రెడ్డి,జిల్లా గౌరవ మహిళా కార్యదర్శి ఆదిలక్ష్మమ్మ, మహిళా సమైక్య విమలా బాయి, ఇంద్రాబాయి, నాయకులు అదెప్ప, మనోహర్, శ్రీనివాసులు, లాలూసాబ్, రాజారెడ్డి తదితర కామ్రేడ్లు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి అంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడి దారులకు, బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయి. లేబర్ కోడ్ల వలన కార్మికులు యాజమాన్యానికి కట్టు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నదన్నారు. . ప్రభుత్వ రంగ సంస్థల న్నిటిని ప్రైవేటీకరణ చేస్తూ ఉండడంతో వాటిలో పనిచేసే ఉద్యోగులు కార్మికులు అభద్రత భావంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు ముద్దుబిడ్డ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మికులు మరింత శ్రమదోపిడికి గురే విధంగా జీవోలు తేవడం దుర్మార్గం అన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, స్కీం వర్కర్లకు జీతాలు పెంచుతామని, ఆటో మోటార్ కార్మిక రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, అసంఘటిత కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పింఛన్ మంజూరు చేస్తామని, మోసపూరిత హామీలు ఇచ్చి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే విధంగా పరిపాలన చేస్తున్నారని వీటిపై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరణ్, గజేంద్ర, బావ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సంక్షేమం దిశగా అడుగులు ..

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండలంలోని పలు గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సంవత్సర కాలంలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, చంద్రబాబు నాయికత్వంలోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ తొలి అడుగు పూర్తి చేసుకుందని ప్రజలకు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యక్రమంలో మండల్ కన్వీనర్ కర్ణం ప్రభాకర్ నాయుడు, చిన్నగాని నరసింహ యాదవ్, కోట్లబాబి, హేమలత బాయి, సునీల్, చంద్రబాబు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గుంతపల్లిలో జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని గుంతపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఏకాదశి పండుగ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది,ఏకాదశి పండుగ సందర్భంగా మొదటి రోజు ఆదివారం గ్రామంలోని మహిళలు,పిల్లలు జ్యోతుల ఉత్సవం నిర్వహించి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవాలయం ప్రత్యేకంగా అలంకరించి,స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీపీఐ నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సిపిఐ పార్టీ నూతన మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కార్యదర్శిగా టి.గంగులప్ప, సహాయ కార్యదర్శిగా లాలూసాబ్, గౌరవ సలహాదారులుగా సూర్యనారాయణ రెడ్డి లను,మిగతా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. సభ్యత్వ నమోదు చేయాలని, అనుబంధ పార్టీలతో కలిసి ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప,సహాయ కార్యదర్శి రమణ,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్,సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి హస్సన్, టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ,గాండ్లపెంట మండల కార్యదర్శి శ్రీరాములు నాయుడు, తలుపుల మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు అదెప్ప, మనోహర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేంద్ర కుమార్ హాజరై గ్రామీణ అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అలాగే పట్టణంలో సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు సిబ్బందికి సూచించారు, ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు,

సర్పంచ్ భర్తకు వార్డు మెంబర్ మధ్య వాగ్వివాదం... గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్త నాగే నాయక్‌కు 4వ వార్డు సభ్యులు సుబహాన్ మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది, గత కొన్ని నెలలుగా 4 వార్డు లో నెలకొన్న సమస్యలపై పనులు పూర్తి చేయాలని,పనులు చేపట్టాలని కోరిన పట్టించుకోవడం లేదని,వార్డు సభ్యులు చెప్పిన పట్టించుకోవడం లేదని వార్డు మెంబర్ సుబహాన్ వాదనకు దిగారు,దీంతో పంచాయతీలో సమస్యలు చాలా ఉన్నాయని,నీకు ఒక్కడికే పనులు ఇవ్వడం జరగదని, చేసే వాళ్ళు చాలా మంది ఉన్నారని, పంచాయితీ కార్మికులకే జీతాలు ఇవ్వడం లేదని ,3 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని,సొంత నిధులతో పనులు చేపట్టి,బిల్లులు అయిన తర్వాత డబ్బులు తీసుకుని జమ చేసుకోమని నాగే నాయక్ పేర్కొన్నారు,దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది,దీంతో ఇతర సభ్యులు సర్ది చెప్పారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, కక్కలరఘునాథ్ రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు,బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, ఋషభ, చాంద్ భాషా,తో పాటు ప్రజలు,సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్చర్యాలకు అద్భుతాలకు నిలయం లేపాక్షి

మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు

విశాలాంధ్ర-లేపాక్షి : ఎన్నో ఆశ్చర్యాలకు అద్భుతాలకు ఆనందాలకు చరిత్రను కళ్లకు కట్టే అద్భుతమైన ఆలయం చరిత్ర పుటల్లో లేపాక్షి నిలయం అవుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం లేపాక్షి దుర్గా వీరభద్ర దేవాలయాన్ని ఆయన కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ తిరుపతి బిజెపి ఇన్చార్జ్ పార్థసారథి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ లేపాక్షి బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి మాజీ అధ్యక్షులు బద్రి దేవాలయం ఆవరణలో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని విశిష్టతను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వేలాడే స్తంభం నాట్య మండపం ఏడు సిరుల నాగేంద్రుడు ఏకశిలా నంది భిక్షాటన మూర్తి సీతాదేవి పాదం తదితర వాటిని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు దేవాలయ ధర్మాదాయ శాఖ తరఫున ఆలయ కమిటీ చైర్మన్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద చరిత్ర కలిగిన దేవాలయం దేశవ్యాప్తంగా ఎప్పుడో గుర్తింపు పొందిందని మరింత అభివృద్ధికి కూడా భవిష్యత్తులో నోచుకుంటుందన్నారు. ఇలాంటి దేవాలయానికి అతి దగ్గరలోనే యునిస్కో గుర్తింపు రావాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక బిజెపి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భనలో జిల్లా జనరల్ సెక్రెటరీ అమర్ దేవేందర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రవితేజ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ అంజలి లేపాక్షి ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ శాల ఫ్లోరింగ్ కొరకు రైస్ మిల్ అధినేత గంగిరెడ్డి దంపతులు లక్ష రూపాయల నగదును అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాదుకు అందజేశారు. అనంతరం దంపతుల పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించిన తర్వాత ఘనంగా సన్మానించారు. తదుపరి ఆలయం కమిటీ తరఫున దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత చక్కెర వ్యాధి, థైరాయిడ్ పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించిందని సాంస్కృతిక మండలి అధ్యక్షులు ప్రసన్న కుమార్, కార్యదర్శి సోలి గాళ్ళ వెంకటేశులు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు సుమలత, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి రాజేశ్వరి తెలిపారు. గండికోట హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 129 మంది రోగుకు వైద్య సేవలందించారు. షుగర్ పేషెంట్లకు ఎఫ్బిసి, పిపిబిఎస్, హెచ్బి ఏ 1 సి, థైరాయిడ్ పరీక్షలలో టీ 3, టి ఫోర్, టి ఎస్ హెచ్ వైద్య పరీక్షలను ఉచితంగా చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ శిబిరంలో క్యాంపు చైర్మన్‌గా రమేష్ బాబు వ్యవహరించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, అంబికా, సాంస్కృతిక మండలి సభ్యులు పాల్గొన్నారు.

పేదల అంధత్వ నిర్మూలనే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల అంధత్వ నిర్మూలనే లయన్స్ క్లబ్ లక్ష్యము అని క్లబ్బు ఇన్స్టాలేషన్ ఆఫీసర్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గోపా నరసింహులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎర్రగుంటలో గల లయన్స్ క్లబ్ ఆసుపత్రిలో 2025 -26 గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్థాయిలోనే లయన్స్ క్లబ్ విశేష సేవలు అందిస్తూ లక్షల మందికి అందత్వాన్ని తొలగించి కంటి వెలుగును ప్రసాదించడం జరిగిందన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శిగా ఉలవల నాగేంద్ర, కోశాధికారిగా కొత్తపాలెం వెంకటేష్ కుమార్ ప్రకటిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. పాత కమిటీ లయన్స్ వారు నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తూ, సేవలను విస్తృతం చేయాలని కోరారు. సభ అధ్యక్షులుగా వేణుగోపాలాచార్యులు, సభ నిర్వహణగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి వ్యవహరించారు.

13న ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ కలవల మురళీధర్ తెలిపారు. పట్టణంలోని సాంస్కృతిక మండలిలో శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్య జ్ఞాపకార్థం భర్త కలవల మురళీధర్, కుమారుడు కలవల నాగతేజ, కోడలు కలవల శర్వాణి, మనవళ్లు మీహాన్ దిశాన్ (సుకన్య సిల్క్స్ ధర్మవరం) వ్యవహరించారన్నారు. ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహాయ సహకారములతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగరు పరీక్షలు చేయించుకుని వస్తే చికిత్సలతో పాటు ఆపరేషన్ కూడా నిర్వహిస్తామని తెలిపారు.

మానవత సంస్థ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హెూమియో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీని చైర్మన్ తల్లం నారాయణమూర్తి అధ్యక్షతన కమిటీని ప్రకటించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ చైర్మన్- కడప - రామచంద్రారెడ్డి, డైరెక్టర్లు రాటాల గోపి రామానుజుల రెడ్డి, అనంతపురం నుండి మానవతా చైర్మన్ శీలా జయరామప్ప హాజరయ్యారు. నూతన కమిటీలో అధ్యక్షులుగా జగ్గా వేణుగోపాల్, కార్యదర్శిగా కోనాపురం సాయి ప్రసాద్, కోశాధికారిగా చల్లా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా మంజునాథ్, సంయుక్త కార్యదర్శిగా తాడిమర్రి రామకృష్ణయ్య, డైరెక్టర్ గాజుల సోమేశ్వర్ రెడ్డి, రాంప్రసాద్ నారాయణమ్మ ఆంజనేయ చౌదరిని ఎంపిక చేశారు. 130 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కమ్మ గార్ల పరుష మహెూత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లి గ్రామములో గల అక్కమ్మ గార్ల పరుష మహెూత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పూజారులు గుంజర మహేష్, బయన్న తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారు జలిదికి వెళ్ళుట పంచామృత అభిషేకాలు పుణ్యాహవచనం శ్రీయుక్త పారాయణమును నిర్వహించారు. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. అన్నదానం చేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM

O.S.. NO. 7/2024

Between:

Dandu Nagesam & others .... Plaintiffs

And

Sarana Mallaiah & others ... Defendants

Notice to Defendants No: D2, D3 and D13

D2 -- T. Mallaiah S/o Venkata subbaiah, aged about 63 years

D3 -- T.V. Kalyan Kumar, S/o T. Venkata Subbaiah, aged about 72 years

D13 -- Jamakayala Vaaradaiah, S/o Jamakayala Sallappa, aged about 50 years, all are R/at Baddalapuram (village), Kanaganapalli (Mandal),Sri Sathya Sai Dist.

పై కేసులో డిఫెన్‌డెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 08-07-2025వ తేది ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసియున్నారు. ఆరోజు మీరు స్వతహాగా కాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరని తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది ; - *08-07-2025*

ఇట్లు
కె.సి.చంద్రమోళి
అడ్వకేట్ - ధర్మవరం.
సెల్ నెం.*9949339254.*

సీఎం పర్యటనకు త్వరతిగతిన ఏర్పాట్లు చేయండి ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 10వ తేదీ కొత్త చెరువులో జరిగే మెగా పేరెంట్స్‌డేకి విచ్చేస్తున్నందున ఇక్కడ ఏర్పాట్లను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ టీఎస్ చేతన్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎస్పీ రత్న, ఆదివారం సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల. జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పనులను అంతరాయం లేకుండా అన్ని శాఖల అధికారులు దగ్గరుండి నాణ్యతగా పనులను చేయించాలన్నారు వీఐపీలు విచ్చేస్తున్నందున అందుకు తగ్గట్టుగా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు పైన ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్‌డిఓ సువర్ణ, తాసిల్దార్ బాలాంజనేయులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మురసలపల్లి పంచాయతీ గ్రామంలో ఆదివారం పట్టపగలే మహిళ మెడలో గొలుసును అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మరసల పల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ, వ్యవసాయ పొలం వద్ద నుండి గడ్డిమోపు ఎత్తుకొస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె కళ్ళలో కారం కొట్టి కిందపడేసి మెడలో ఉన్న మూడు తులాలు బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. శాంతమ్మ అరుపులు విని గ్రామానికి చెందిన కొంతమంది మహిళను 108 వాహనం ద్వారా చిలమత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేదలకు కంటి వెలుగు ప్రసాదించడంలో సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడంలో ఎంతో సంతృప్తి ఉందని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరా, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ చాంద్ భాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగుళూరు వారి సహాయ సహకారాలతో నిర్వహించారని తెలిపారు. 78 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 408 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

గురు పూర్ణిమ మహెూత్సవ వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే కాలనీ కొత్తపేటలో గల శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయములో గురు పూర్ణిమ మహెూత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించామని పూజారి రాజా స్వామి తెలిపారు. ఈ వేడుకలు ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మొదటి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలను, అర్చనలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించానరు. 10వ తేదీన సాయి రక్తదాన శిబిరం ఉంటుందని దాతలు ముందుకు రావాలని కోరారు.

ఘనంగా ఏపీ ఉపాధ్యాయ సంఘం అభ్యసన వర్గ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లయోలా ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అభ్యసన వర్గ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఏపీ యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీ యుఎస్ సంఘం నిరంతరం పోరాడుతూ జాతీయ సమైక్యత కొరకు పని చేస్తుందని తెలిపారు. బదిలీ కౌన్సిలింగ్లో ఎస్జీ టీచర్స్ కొరకు మానువల్ కౌన్సిలింగ్ కోసం పోరాటం చేసిందని తెలిపారు. మినిమం టైం స్కేల్, ఉపాధ్యాయులకు సర్వీస్, సర్వీస్ రిజిస్టర్స్ ను ప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏను వెంటనే ప్రకటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల అధ్యక్షులు అమర చంద్రబాబు, కళ్యాణి, కార్యదర్శులు సురేష్, ఎర్రి స్వామి, రాష్ట్ర కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, భాస్కరయ్య, వెంకటేశ్వర ప్రసాద్, అన్నం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరానికి ఆదివారం బోర్ బావి తవ్వడానికి మండల నాయకులు పూజ చేసారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జెడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ కన్వీనర్ కుమారస్వామి మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇరిగేపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ శిల్పా కేంచు యాదవ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను పంపిణీ చేశారు, తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలపడంతో వెంటనే స్పందించిన నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లగా బోరు మంజూరు చేశారు. జడ్పిటిసి కన్వీనర్ తిప్పేస్వామి మాజీ కన్వీనర్ కుమార్ స్వామి ఇరిగేపల్లి శ్రీనివాస్, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ మార్కెట్ డైరెక్టర్ శిల్ప కంచు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ సర్పంచ్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

1100 సేవలను వినియోగించుకోండి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి....

విశాలాంధ్ర-అమడగూరు : రెడ్డివారి పల్లి గ్రామంలో ఆదివారం పూజారులు డి.గంగులప్ప, గంగరాజులు తొలి ఏకాదశి సందర్భంగా రెండు కోరికలు తీర్చే అమ్మవారిగా విరుజల్లుతున్న గంగాదేవి అమ్మవారిని గ్రామంలోని ప్రజలు వివిధ రకాల పూలమాలలు, తులసి మాలలు, తమలపాకు మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ ప్రజలు గంగమ్మ తల్లికి కాయ కర్పూరాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని మహిళలు, వృద్ధులు యువకులు, పిల్లలతో పాటు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 7, జూలై 2025

ప్రమాదాలకు నిలయం ధర్మవరం ..కల్యాణదుర్గం రహదారి

కల్వర్టు నిర్మాణం ఎప్పుడో..?

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: నిత్యం వందల వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారి నిర్మాణానికి ఏళ్ల తరబడి కాలయాపన జరుగుతోంది. కళ్యాణదుర్గం - ధర్మవరం ప్రధాన రహదారి విస్తరణ పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. కళ్యాణదుర్గం నుండి నూతిమడుగు వరకు రహదారిని విస్తరించి మధ్యలో కల్వర్టుల నిర్మాణం చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్‌బి. కి నిధులు కేటాయించింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో కల్వర్టులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. దీని మూలంగా నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎగువపల్లి, రాంపురం, నూతిమడుగు గ్రామాల మధ్య నాలుగు కల్వర్టుల నిర్మాణం ఆగిపోయాయి. దీని మూలంగా ఎదురెదురు వాహనాలు వస్తే ఇబ్బందుల

పడుతున్నారు. దీనికి తోడు రహదారికి పక్కనే ప్రైవేట్ కేబుల్ ఆపరేటర్లు కాలువ తవ్వి వదిలేశారు. ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారులు కల్వర్టుల నిర్మాణ ప్రదేశంలో కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. మంగళకుంట గేట్ సమీపంలో ఉన్న కల్వర్టు నిర్మాణం తీవ్ర ప్రమాదంగా మారింది. చీకటి పడితే రహదారిపై వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రోడ్డులో నూతనంగా వచ్చే వాహనదారులు కల్వర్టులు మరమ్మత్తులో ఉన్నాయని తెలియకుండా ముందుకు వేగంగా కదులుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నూతిమడుగు వద్ద పెన్నా నదిపై నిర్మించిన బ్రిడ్జి కూడా పూర్తిగా దెబ్బతింది. ఇటీవల ఈ బ్రిడ్జి మరమ్మతులు చేపడతామని స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ పనులను కూడా త్వరగా మొదలు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్ అండ్ బి ఇంజనీర్లు చొరవ తీసుకొని గుత్తేదారుపై ఒత్తిడి తెచ్చి కల్వర్టుల పనులు సకాలంలో పూర్తిచేసి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

నిజ నిర్ధారణ కమిటీ నిజాలు నెగ్గు తేల్చేనా...?

కళాశాలలపై నిఘానేత్రం ..

విశాలాంధ్ర - జేఎన్టీయూ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ ప్రైవేట్ కళాశాలలో ఉన్న అధ్యాపక బృందం, పరిశోధన కేంద్రాలు, క్రీడా మైదానం, మౌలిక వసతులపై నిజ నిర్ధారణ కమిటీ నిజాలను నెగ్గు తేల్చేనా..! విశ్వవిద్యాలయం రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో అనుబంధను కళాశాలగా గుర్తింపును పొందేందుకు తమదైన వ్యూహాలను రూపకల్పన చేసుకుని సన్నద్ధతలో ఉన్నాయి. విద్యార్థుల భవితకు పునాది వేసేది బోధన, పరిశోధన కీలకమైనవి..అయితే కొన్ని కళాశాలలో తాత్కాలిక అధ్యాపకులు ను నియమించుకునే దోపిడీ పర్వం కొనసాగిస్తున్నారు. అధ్యాపకులకు జీతాలు వారి అకౌంట్‌కు బదిలీ చేయించి వారిచేతే డబ్బులు బ్యాంకులో ఉపసంహరించుకొని నగదు రూపంలో వెనక్కు తీసుకుని వచ్చి వసూలు చేస్తూ తమదైన.. కొత్త తరం వ్యాపార వ్యూహాలను అమలు చేస్తున్నారు. కళాశాలపై అన్వేషణ లోతుగా చేస్తే పరిశోధనా కేంద్రాలలో పరికరాలు, ఉపాధి కల్పన, విద్యార్థుల మౌలిక సౌకర్యాలు నివేదిక అంశాలపై అధ్యయనం చేస్తే సరికొత్త విషయాలను వెలుగులోకి వస్తాయి.. కమిటీ సభ్యులు ఇచ్చే నివేదిక.. ఆధారంగా కళాశాల అనుబంధం, సీట్లు పెంపు, ఫీజుల ధరలు

యువ ఇంజనీర్ల భవితవ్యానికి కీలకం కానున్నాయి. కొన్ని కళాశాలలతో కమిటీ సభ్యులు లోపాలను వెల్లడి కాకుండా.. ముందస్తు కమిటీ సభ్యులతో ఒప్పందాలను చేసుకుని.. నివేదికలో వెల్లడి కాకుండా తమదైన ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

కమిటీ సభ్యులకు దిశ నిర్దేశం

కళాశాలలో ఉన్న వాస్తవిక విషయాలు అన్వేషణ చేపట్టే మార్గదర్శకాలను అధ్యాపక బృందానికి వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ లో మార్గదర్శకాలను జారీ చేస్తూ దిశ నిర్దేశం చేస్తూ ఉన్నారు. లోపాలకు తావు లేకుండా అంతఃకరణ శుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన గొప్పవ్యక్తి జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-గుంతకల్లు : బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడిన మహా గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ హాజరైనారు .పట్టణం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహమునకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా కేఎల్ స్వామి దాసు మాట్లాడుతూ, అణగారిన వర్గాల కోసం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం వారి హక్కులకై అహర్నిశలు శ్రమించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసినమహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నీ కొనియాడారు, కేంద్ర రక్షణ శాఖ మంత్రిగానూ కార్మిక శాఖ మంత్రిగాను రైల్వే శాఖ మంత్రి గాను వ్యవసాయ శాఖ మంత్రి గాను కమ్యూనికేషన్స్ మంత్రిగాను భారతదేశానికి సేవలు అందించిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ తిరుగులేని నాయకుడిగా జననేతగా బడుగుల బంధువుగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ని 1908 సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలో చాంద్వా అనే కుగ్రామంలో శోభిరామ్ బసంతి దేవిల పుణ్య దంపతులకు జన్మించారు ఆయన చిన్నతనం నుండే అంటరానితనం, కుల వివక్షతను రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, అంతేకాకుండా నెహ్రూ క్యాబినెట్లో అతి చిన్న వయసులోనే కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన మహనీయులు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు ఓటమి ఎరుగని నాయకునిగా పోరాట యోధుడిగా భారతదేశ చరిత్రలో 50 సంవత్సరాలుగా పార్లమెంట్ మెంబర్‌గా కొనసాగిన గొప్ప మహా వ్యక్తిని కొనియాడారు. భవిష్యత్ తరాలు ఆయన స్ఫూర్తిని కొనసాగిం చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, గుంతకల్ టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి హరిబాబు, ఎల్ఐసి రిటైర్డ్ ఆఫీసర్ ఉల్లిగప్ప, రైల్వే ఆఫీసర్ వసంత కుమార్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు మోహన్ మాదిగ, రాంబాబు మాదిగ, జయరాం మాదిగ, మండల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ చోరీ.. లబోదిబోమన్న రైతులు

ఒకేరోజు నాలుగు తోటల్లో చోరీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: వ్యవసాయమే జీవనాధారంగా కుటుంబాలను, పోషించుకుంటున్నామని మా వ్యవసాయ తోటల్లో కేబుల్ వైరు చోరి చేశారని రైతులు యాలేటి మనోహర్, గొల్ల సురేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రోజువారి గానే మా వ్యవసాయ పొలంలోకి ఆదివారం వెళ్ళామని మోటార్లను ఆన్ చేస్తే ఏ ఒక్కటి ఎత్తుకో లేదన్నారు. చుట్టుపక్కల రైతులను అడిగేందుకు వెళ్లగా మా వ్యవసాయ తోటలోని కేబుల్ వైరు చోరీకి గురైందని ఆ రైతులు చర్చించుకున్నారు. వ్యవసాయ పరికరాలకే దొంగలు తెగబడుతున్నారని ఇప్పటికైనా

పోలీసులు రైతులను కాపాడే విధంగా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలన్నారు. సుమారు ఇప్పుడు కొనాలంటే వేల రూపాయలు ఖర్చు వస్తుందని పెట్టుకున్న పంటలు ఎండిపోతాయని, మాకు న్యాయం చేసే దిక్కు ఎవరిని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల పీఆర్సీ, డీఏ, ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: 12 వ పిఆర్ సి. అమలు, బకాయి బడ్డ డి ఏలు. ఇతర ఆర్థిక బకాయిలు సత్వరమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ధర్మవరం జోన్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఒకవేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30 శాతము మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు. మెమో 57 ప్రకారం సెప్టెంబర్ 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, ధర్మవరం జోన్ నాయకులు ఆంజనేయులు, రామాంజనేయులు, సాయి గణేష్, వెంకట కిషోర్, రిటైర్డ్ పెన్షనర్స్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

జంట దేవాలయాలను దర్శించుకున్న మడకశిర ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన శ్రీ కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం తొమ్మిదవ రోజున స్వామి వారి పెద్ద సరిగెత్తు సందర్భంగా మడకశిర శాసనసభ్యుడు మరియు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్. రాజు తమ కుమారుడు సందేశ్ మోక్షజ్ఞ తో కలిసి ఆంజనేయస్వామిని, శ్రీ కుళ్లాయి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకు ముందుగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రుక్మిణీ పాండురంగ స్వామికళ్యాణోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక పాండురంగ స్వామి దేవాలయంలో రుక్మిణీ పాండురంగ స్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. స్వామి, అమ్మవార్లకు నూతన వస్త్రాలు, ఆభరణాలు సమర్పించారు. కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భజనలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. రాత్రికి స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు స్వామి వారికిమొక్కులు చెల్లించుకున్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణానికి చవ్వా గోపాల్ రెడ్డి హామీ ..

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భోజన వసతి సౌకర్యం నిమిత్తం సుమారు ఐదు లక్షలు వెచ్చించి త్వరలో డైనింగ్ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆదివారం హైస్కూల్లో ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్ పార్టీ సమావేశంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వ గోపాల్ రెడ్డి సంబంధిత హెచ్‌ఎం కు హామీ ఇచ్చారు 1979 80 బ్యాచ్ విద్యార్థుల సహకారంతో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మంచి పని త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు దీంతో చవ్వా గోపాల్‌రెడ్డికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

గుడ్డద రంగప్ప స్వామి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర-అగళి : తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం మండలం హెచ్‌డీ హళ్ళి గ్రామంలో గుడ్డద రంగప్ప స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి వివిధ పూలమాలలతో చూడముచ్చటగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఈసందర్భంగా నూతనంగా తవ్విన బోర్ బావికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పూజలు చేసి కొత్త మోటర్ ను అమర్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ మండల కన్వీనర్ తిప్పే స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకేంచు యాదవ్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, సర్పంచ్ సన్నమ్మ రంగయ్య మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ కో క్లస్టర్ ఇంచార్జ్ శివన్న, షౌకత్ పాల్గొన్నారు.

ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- ఎరుకల సంక్షేమ సంఘం నాయకులు,
- గోరంట్లలో ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఎరుకల సంక్షేమ సంఘం నాయకులు, ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కమిటీ నెంబర్ దేవరకొండ ఉమా శంకర్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం మరియు ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కమిటీ నెంబర్ దేవరకొండ ఉమా శంకర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఏకలవ్యుని మహారాజు జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు, దేవరకొండ ఉమా శంకర్ మాట్లాడుతూ ఎరుకల ప్రజల చరిత్రకు మూల పురుషుడై నటువంటి మూల నివాసి మహా భారతంలోనూ అస్త్ర శాస్త్ర విలువిద్యలు మరియు అనేక వనమూలికలతో వైద్యం చేసిన శాస్త్రవేత్త అన్నారు, వన్యప్రాణులను రక్షించే మహావీరుడు ఏకలవ్యుడనీ,ఆదివాసి నిషాద కుల మహారాజైన హిరణ్య ధన్యుడు సులేఖలకు తొలి ఏకాదశి శుక్లపక్షం, ఆషాడ మాసంలో జన్మించిన మహావీరుడు ఏకలవ్యుడన్నారు, ద్రోణాచార్యునికి గురుదక్షనగా తన బొటనవేలును ఇచ్చిన మహనీయుడు, ఆరాధ్య దైవం ఏకలవ్య మహారాజు జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరపాలని, అదే రోజున సెలవుదినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏకలవ్య విగ్రహాలు మండల స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ, ఎస్టి ఎస్సి విజిలెన్స్ మోంటి కమిటీ మెంబర దేవరకొండ ఉమాశంకర్, సత్య జిల్లా అధ్యక్షుడు సాకే వెంకట్ రాముడు,మాజీ ఎంపీటీసీ దేవరకొండ మునిస్వామి, గోరంట్ల టౌన్ ప్రెసిడెంట్ సాకే నరసింహప్ప, శ్రీనివాసులు, ఎల్ఎన్ నారాయణస్వామి, గంగాధర్, కిష్ట, టీచర్ నాగరాజు, రమణప్ప, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థాన సన్నిధిలో అనంతపురం కలెక్టర్

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని కసాపురం గ్రామంలో లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ వారి కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్తలు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు స్వాగతం పలుకుతూ ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను దర్శించి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్ వారి సతీమణి దంపతులను శాలువాతో సన్మానించి స్వామివారి పట్టు వస్త్రాలు లడ్డు, స్థల చరిత్ర బుక్స్ ప్రసాదాలు ఇచ్చారు. అర్చకులు రాకేష్ స్వామి .. 1008 సార్లు తులసిదలార్చిన సేవ లో ఆలయ ధర్మకర్తలు తలారి పరశురాముడు, శకుంతల దంపతుల చేతుల మీదుగా హాజరైన భక్తులుకు అన్నప్రసాధన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి, ఎస్సై వెంకటస్వామి ట్రస్ట్ శంకర్ ,ఆలయ ప్రచార కార్యదర్శి సుధాకర్, ఓంశాంతి ప్రసాద్, వీఆర్వో కృష్ణ ,మల్లి, రంగస్వామి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెట్టికంటి ఆంజనేయస్వామి సన్నిధిలో ..

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారిని దర్శించుకున్నకలెక్టర్ వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులను అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, ఆలయ అధికారులు, పర్యవేక్షకులు పి.వెంకటేశులు, వేద పండితులు, ప్రధానఅర్చకులు కె.రాఘవాచార్యులు, అర్చకులు ప్రశాంత్ స్వామి, చక్రిస్వామి, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు స్వామి వారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీగా వెన్నపూస వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెన్నపూస వెంకటరామిరెడ్డి వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఆదివారం నియమితు లయ్యారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

లక్ష్మీనారాయణప్ప మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల 2 వార్డులో కాపురం ఉంటున్న భజంత్రీ లక్ష్మీనారాయణతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప వారి ఇంటి వద్ద చేరుకొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,మాజీ ఎంపీ నిమ్మల తో పాటు మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, సాగు నీటి సంఘం అధ్యక్షులు ఆకుల చలపతి, చాకల రామచంద్ర, డీలర్ త్యాగరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

నడిరోడ్డుపై కుక్కల స్వైర్య విహారం

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలో కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయి. చెరువు కట్టపై వ్యర్థాలు వేస్తుండటంతో గుంపులుగా చేరిన కుక్కలు వాహనదారుల ప్రయాణానికి అడ్డంకిగా మారుతున్నాయి. ఇప్పటికే చాలామంది ద్విచక్ర వాహనదారులు కుక్కల ధాటికి ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ కుక్కల బెడద తప్పించి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల రాక

విశాలాంధ్ర-అగళి : మండలంలోని పి.బ్యాడిగెర పంచాయతీ కేంకెర గ్రామం నుండి హెచ్‌డి హళ్లి పంచాయితీ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్. రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి రానున్నట్లు జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి మాజీ కన్వీనర్ కుమార్ స్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకేంచుయాదవ్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ తెలిపారు.తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేసామన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాల ప్రకారం కేంకేర పి బ్యాడ్ గారా హెచ్చి హళ్లి గాయత్రి కాలనీ హెచ్చి హళ్లి దేవరాల్లి గ్రామంలో జరిగే తొలి అడుగు కార్యక్రమానికి శాసనసభ్యులు ఎమ్మెస్ ఎమ్మెల్యే రాజుటీటీడీ నెంబర్ ఎంఎస్ రాజు మడకశిర టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పాల్గొంటారు.. మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పేదల సంక్షేమమే తమ లక్ష్యం...

విశాలాంధ్ర-తాడిపత్రి: పేద ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి. సంజీవరెడ్డి మహిళ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతిలత పేర్కొన్నారు. ఆదివారము కడప రోడ్ రవితేజ పంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్స్, మహిళ లయన్స్ క్లబ్ 2025-26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి. సంజీవ రెడ్డి కార్యదర్శి టి.నారాయణస్వామి కోశాధికారి వై.లక్ష్మీనారాయణ రెడ్డి తదితర కార్యవర్గ సభ్యులు, మహిళా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతులత కార్యదర్శి లక్ష్మి కోశాధికారి హైమావతి తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రాథమి1క వైద్యశాలలో గర్భిణీలకు మందుల పంపిణీ, ఉచిత భోజనం చేస్తున్నామన్నారు.

వైభవంగా తొలి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణీ పాండురంగస్వామి దేవాలయంలో ఆదివారం ఆషాడ మాసం తొలి ఏకాదశి పూజలు విశేషంగా జరిగాయి. రుక్మిణి పాండురంగస్వామికి వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మాల్య విసర్జన, అష్టోత్తర జరిపించిన అనంతరం విశేష పుష్పాలకరణ చేసి నైవేద్యం సమర్పించి మహామంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో శ్రీవారి పల్లకి సేవ నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉంతకల్లు గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి రావడంతో ఎస్సై నబి రసూల్ బందోబస్తు నిర్వహించారు.

అక్కమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బుక్కపట్నం : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఏకాదశి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో మధ్య జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏలువ గంపను గ్రామ పురవీధుల గుండా ఊరేగించి స్థానిక చెరువులో ఏకాదశి వేడుకలను నిర్వహించారు. అక్కమ్మ దేవతలకు 9 మంది చిన్నారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. చిన్నాగమ్మ దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రైతులు ఎడ్లబండ్లను ఊరేగించారు.

పి 4 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి 4 కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని (నిరుపేదలు) బంగారు కుటుంబాల అభివృద్ధికి దత్తత తీసుకొని దాతలు సహాయంతో వారు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో నరేంద్ర కుమార్ పేర్కొన్నారు, గోరంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు సమావేశం నిర్వహించారు, మండలంలో సర్వే చేయడంతో 1609 బంగారు కుటుంబాలు వున్నాయని, దాతలు చేయుత నివ్వాలన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశయాలను కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్, గిరిధర్ గౌడ్, నాగరాజు, పచ్చ అశోక్ కుమార్, నిమ్మల శ్రీధర్, శ్రీనివాసులు,వేణు, రాజారెడ్డి, ఋషభ చాంద్ భాషా, అనుమోలు హరి, గంగంపల్లి సుబహాన్, జాంపుల అచ్యుత్ చౌదరి, రోహిత్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ గ్రామీణాభివృద్ధి

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి గ్రామీణ అభివృద్ధి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు మండలంలోని గ్రామీణ ప్రజలతో సమావేశం నిర్వహించి ఈ క్రమంలో మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక స్వచ్ఛత సంస్థలతో పాటు ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొట్టమొదటిసారిగా గ్రామీణ అభివృద్ధి ప్రాముఖ్యతను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. మొట్టమొదటి ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని 2025 జూలై 6 తేదీన నిర్వహించడానికి ప్రపంచంలోని ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించడం చాలా శుభ సమయం అన్నారు. అలాగే ప్రపంచ గ్రాముల అభివృద్ధి యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల్లో అవగాహన పెంచడం ప్రజలకు సహకారం అందించడం స్థిరమైన అభివృద్ధికి మద్దతు తెలపడం ప్రపంచ గ్రామీణ అభివృద్ధి చేయడంతో పాటు పేదరిక నిర్మూలన ఆహార భద్రత పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ డిజిటల్ మరియు ఆర్థిక చేరిక అవగాహన పెంచడం సహాయక సంస్థలు గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులపై పనిచేసే సంస్థలకు విరాళం ఇవ్వడం లేదా వారితో స్వచ్ఛందంగా పనిచేయడం స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం స్థానికంగా పండించిన ఆహార మరియు గ్రామీణ కళాకారులకు తయారు చేసిన ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేయడం ఇలా అనేకమైన సుస్థిరమైన పద్ధతులు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఏపీవో జగదీష్, ఏపీఎం తిప్పన్న మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని టెక్నికల్ అసిస్టెంట్లు తోపాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు,అంగనవాడి సూపర్వైజర్ కమలమ్మ, మండల కేంద్రంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.